Vaartha

# వృద్ధిలో కెనరా హెచ్ఎస్‌బిసి ఇన్సూరెన్స్

**ముంబయి, ఏప్రిల్ 24:** 2010-11 ఆర్థిక సంవత్సరంలో కెనరా హెచ్ఎస్‌బిసి, ఓరి యంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ లైఫ్ ఇన్సూ రెన్స్ కంపెనీ భారీగా 83 శాతం మేర వృద్ధిని నమోదు చేసుకుంది. ఈ బీమా కంపెనీని ప్రభుత్వ రంగ బ్యాంకులైన కెనరా బ్యాంక్, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్‌తో కలిసి హెచ్ఎస్‌బిసి సంయుక్తంగా ఏర్పాటు చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.1532 కోట్ల ప్రీమియంను 1,11,000 పాలసీలను జారీ చేయడం ద్వారా వసూలు చేశారు. ఈ సంద ర్భంగా కంపెనీ సిఇఒ జాన్ హోల్డేన్ మాట్లా డుతూ తమ పాలసీలు వినియోగదారులను ఆకట్టుకునే విధంగా ఉండటం వల్ల ఇది సాధ్యమైందన్నారు. తమ కంపెనీకి భాగస్వామ్య బ్యాంకులను నుంచి కూడా మద్దతు ఉందన్నారు. త్వరలో మరిన్ని పాలసీలను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. బీమా రంగంలో కంపెనీ మరింత వృద్ధిలోకి రావడానికి వినియోగదారులు చూరగొనే పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు.